మెరుగైన వైద్య సేవలందించాలి

- కల్వకుర్తి ఎమ్మెల్యే కశిరెడ్డినారాయణరెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డి

కల్వకుర్తి రూరల్, ఆగస్టు 9 : ప్రభుత్వ దవాఖానకు వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలందించాలని కల్వకుర్తి ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డి వైద్యులకు సూచించారు. శుక్రవారం కల్వకుర్తి పట్టణంలోని ప్రభుత్వ దవాఖానలో దవాఖాన అభివృద్ధి సంఘం సమావేశానికి ఆయన హాజరై ఆయన మాట్లాడారు. దవాఖానలో వైద్యుల కొరత పలు సమస్యలను దవాఖాన సూపరింటెండెంట్ శివరాం ఆయన దృష్టికి తీసుకురాగా ఆయన స్పందించి సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తామన్నారు. అంతకుముందు స్వచ్ఛదనం–పచ్చదనం కార్యక్రమంలో భాగంగా దవాఖాన ఆవరణలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో జెడ్పీ మాజీ వైస్‌చైర్మన్ బాలాజీసింగ్, మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం, వైస్‌చైర్మన్ షాహేద్, విజయ్‌కుమార్‌రెడ్డి, డీఎంహెచ్‌వో బీమానాయక్ పాల్గొన్నారు.

మొక్కలతోనే మానవమనుగడ

మొక్కల సంరక్షణతోనే మానవ మనుగడ ఆధారపడి ఉందని ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. శుక్రవారం కల్వకుర్తి పట్టణంలోని తిమ్మరాశిపల్లి చెరువు వద్ద ఈత చెట్లను, సీకేఆర్ ఫంక్షన్‌హాల్, 13, 14, 15వ వార్డుల్లో కల్వకుర్తి మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం, నాయకులతో కలిసి మొక్కలను నాటారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ షాహెద్, మాజీ జెడ్పీవైస్ చైర్మన్ బాలాజీసింగ్, మున్సిపల్ కమిషనర్ ఆశ్రిత్‌కుమార్, ప్రజాప్రతినిధులు, మున్సిపల్, ఆయాశాఖల అధికారులు తదితరులు ఉన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన నాయకులు

వెల్దండ, ఆగస్టు 9 : మండలంలోని కుప్పగండ్ల గ్రామానికి చెందిన గౌడ సంఘం నాయకులు కల్వకుర్తి ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. శుక్రవారం హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో ఎమ్మెల్యేను కలిసిన గౌడ సంఘం నాయకులు ఈనెల 18వ తేదీన కుప్పగండ్ల గ్రామంలో బహుజన విప్లవ వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరుకావల్సిందిగా ఎమ్మెల్యేను ఆహ్వానించి శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో నాయకులు వెంకటయ్యగౌడ్, శ్రీనివాస్‌గౌడ్, అల్లాజీగౌడ్, నాగరాజు గౌడ్, శివరాజుగౌడ్ ఉన్నారు.

పది రోజుల్లో సమస్యలు పరిష్కరించాలి

విద్యార్థులతో మాట్లాడుతున్న ఎల్లేని సుధాకర్ రావు

పెంట్లవెల్లి, ఆగస్టు 9 : మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలలో ఉన్న సమస్యలను పరిశీలించాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు ఎల్లేని సుధాకర్ రావు అన్నారు. శుక్రవారం కేజీబీవీ పాఠశాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పాఠశాలలో వారం రోజుల కిందట ఫుడ్ ఫైజన్‌తో విద్యార్థులు దవాఖాన పాలైనా ఇంత వరకు మంత్రి జూపల్లి మాత్రం కేజీబీవీ పాఠశాలను సందర్శించలేదన్నారు. పాఠశాలను సందర్శించకుంటే పాఠశాలలో ఉన్న సమస్యలు ఎలా తెలుస్తాయని ఆయన మంత్రి జూపల్లిని ప్రశ్నించారు. కేజీబీవీ హాస్టల్‌ను సందర్శించి విద్యార్థులను ఆయన పరామర్శించారు. హాస్టల్ కనీస మౌలిక సౌకర్యాలు కూడా లేవన్నారు. పది రోజుల లోపు హాస్టల్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని ఆందోళన బాట చేపడుతామని ఆయన హెచ్చరించారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

ఎస్‌జీఎఫ్ ఆధ్వర్యంలో టోర్నీ కం సెలెక్షన్స్

నాగర్‌కర్నూల్, ఆగస్టు 9 : జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో 68వ స్కూల్ గేమ్స్ టోర్నమెంట్ కం సెలక్షన్స్ సమావేశాన్ని నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో శుక్రవారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా డీఈవో గోవిందరాజులు హాజరై టోర్నమెంట్‌కు సంబంధించిన షెడ్యూల్ విడుదలైనందున నెలలో రెండో వారంలో మండల స్థాయి, మూడో వారంలో డివిజన్ స్థాయి సెప్టెంబర్‌లో జిల్లాస్థాయి టోర్నమెంట్ కం సెలక్షన్స్ నిర్వహించుకోవాలని జిల్లాలోని వ్యాయామ ఉపాధ్యాయులకు సూచించారు. జిల్లాలో ప్రతిభగల క్రీడాకారులను వెలికితీసి గతంకంటేమంచి ఫలితాలను సాధించడానికి వ్యాయామ ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. జిల్లాలో గత నెల 57మంది వ్యాయామ ఉపాధ్యాయులకు పదోన్నతులు రావడంతో వారందరినీ డీఈవో శాలువాలు కప్పి సత్కరించారు. కార్యక్రమంలో జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ సెక్రటరీ పాండు, యువజన స్పోర్ట్స్ అధికారి సీతారాం పాల్గొన్నారు.

Before the Hon'ble Arbitrator / Dy. Registrar of Chits at Mahabubnagar
ARB. Claim No.125 of 2024

Between
NEESTHAM CHITS (P) LTD., BR. Mahabubnagar ... **Disputant**
And
Rathlavath Saraswathi and others ... **Opponents**

NOTICE

To
1) Rathlavath Saraswathi W/o Rajashekar, aged 32 years, Occ: Tailor, R/o H.No.5-111, Nagarlabanda Thanda Vg., Weepangandla Mdl., Nagarkurnool Dist.,
2) Bogini Nagaraju S/o B. Swamy, aged 42 years, Occ: Police Constable No.200 of Police Station (Rural) Wanaparthy town & Dist., R/o H.No.3-24-77, Chakali Veedi, near Gandhi High School at Kollapur Vg & Mdl, Nagarkurnool Dist.
3) Kolla Mahesh Babu S/o K. Chandraiah, aged 34 years, Occ: Police Constable No.2364, Police Station (Rural) Wanaparthy town & Dist., R/o H.No.2-166, Choutabetla Vg. of Kollapur Mdl., Nagarkurnool Dist.
... **Opponents**

Claim for Recovery of Rs.2,22,690/- (Rupees Two Lakhs TwentyTwo Thousand Six hundred ninety only)

Take notice that the above Arbitration case filed by the Disputant to recover the chits dues under A.P. Chit Fund Act. and Rules of 2008 against you and others. You are avoiding the notice, hence we are publishing notice on you to appear before the Arbitrator H.No. 7-5-108/2/A, back side of Telephone Exchange, Venkateshwara Colony, Mahabubnagar on **24-08-2024** at **11-30A.M.** for your appearance, in person or through an Advocate, in case you failed to appear before this Hon'ble Arbitrator the Claim will be decided ex-parte.

"By the order of the Arbitrator"
Mahabubnagar

S. MALLA REDDY Advocate
H.No.8-6-212, Padmavathi Colony
Mahabubnagar . Cell No.9000002415

హామీలు అమలు చేయాలి

తాడూరు, ఆగస్టు 9 : గ్రామపంచాయతీ కార్మికులకు అసెంబ్లీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయాలని కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు కాశన్న డిమాండ్ చేశారు. తెలంగాణ గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఒక్కరోజు సమ్మెలో భాగంగా శుక్రవారం గ్రామ పంచాయతీ కార్మికులు ఎంపీవోకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కాశన్న మాట్లాడుతూ గ్రామ పంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేయడంతోపాటు కనీస వేతనాలు అమలు చేయాలని కోరారు. కార్యక్రమంలో కార్మికులు బాలయ్య, సుబ్బయ్య, ఖైరత్, పరశురాం, లక్ష్మణ్, రాములు, కృష్ణ తదితరులు ఉన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

BANK DD పోయినది
L. ANUSHA D/o L.GANESH, R/o H.No. 44/89/14/0/1, Ram nagar Colony, Wanaparthy, తేదీ: 04-07-2024న, SBI Bank యొక్క 5,00,000/- (ఐదు లక్షలు) DD తీసుకోవడం జరిగినది. DD No. 674420 గల DD ని బ్యాంక్ నుండి తీసుకొని వస్తుండగా దారిలో ఎక్కడో పడిపోయినది. మేము DD కొరకు చుట్టు ప్రక్కల ప్రదేశాలలో వెతకడం జరిగినది, కాని దొరకలేదు. ఎవరికైన దొరికినచో క్రింది నెంబర్‌కు సంప్రదించగలరు.
9494093090

KIDNY STONES
★మూత్ర పిండాల్లో రాళ్ల సమస్యకు ఆపరేషన్‌లేని హోమియో పరిష్కారం, 47 సం. అనుభవంతో 100% గ్యారంటీ, జయసూర్య హోమియో క్లినిక్ A Centre for Kidney Stones Opp: రైల్వే డిగ్రీ కాలేజ్, మెట్రో పిల్లర్ నం. 1058, తార్నాక, సికింద్రాబాద్. ఫోన్: 9866007924, 9550336677, 040-27000580
NT- 332617

PLOT FOR SALE
★జడ్చర్ల టౌన్‌లో @ DTCP, RERA అప్రూవ్డ్ వెంచర్‌లో వెంటనే ఇళ్ళు కట్టుకోవడానికి అనువైన ప్లాట్స్, సీసీ రోడ్స్, బ్యాంక్ లోన్‌తో కలవు. 6309977999
NT- 40

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794

ఘనంగా నాగుల పంచమి

అచ్చంపేటరూరల్/అమ్రాబాద్, ఆగస్టు 9 : అచ్చంపేట మండలంలోని ఉమా మహేశ్వరాలయంలో శుక్రవారం నాగుల పంచమి వేడుకలు నిర్వహించారు. ఎమ్మెల్యే వంశీకృష్ణ సతీమణి, సీపీఎం ట్రస్టు చైర్‌పర్సన్ చిక్కుడు అనురాధ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి దీపారాధన చేశారు. అదేవిధంగా అమ్రాబాద్, పదర ఉమ్మడి మండలాల్లో ఆయా గ్రామాల ప్రజలు శుక్రవారం నాగుల పంచమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అమ్రాబాద్‌లో మహిళలు పుట్టల ను, నాగుల విగ్రహాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సంభుశోభ, శేఖర్ యాదవ్, మహమ్మద్ అజీమ్, తదితరులు పాల్గొన్నారు.

నాగ దేవతల విగ్రహ ప్రతిష్ఠాపన

అచ్చంపేటటౌన్, ఆగస్టు 9 : అచ్చంపేట పట్టణంలోని వాసవీ కన్యకాపరమేశ్వరీ ఆలయంలో శుక్రవారం నాగ దేవతల విగ్రహ ప్రతిష్ఠాపన చేశారు. ఎమ్మెల్యే వంశీకృష్ణ, అనురాధ దంపతులు ఆలయంలోని సుబ్రమణ్యస్వామి విగ్రహానికి వెండి తొడుగుకు రూ.లక్ష వి రాశం అందజేశారు. అనంతరం స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి బాలరాజు, కోశాధికారి శ్రీనివాసులు, ట్రస్టు సభ్యులు కర్ణస్వామి, చంద్రమౌళి, భాస్కర్, వినోద్, నరేశ్, సంస్థ సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

అచ్చంపేటటౌన్ : కన్యకా పరమేశ్వరి ఆలయంలో ప్రతిష్ఠించిన నాగ దేవతల విగ్రహాలు

ప్రతిఒక్కరూ మొక్కలు నాటాలి

- జీవకోటి మనుగడకు చెట్లే మూలం
- కలెక్టర్ బదావత్ సంతోష్
- ముగిసిన 'స్వచ్ఛదనం-పచ్చదనం'

అచ్చంపేటటౌన్ : మొక్క నాటుతున్న కలెక్టర్ బదావత్ సంతోష్, ఎమ్మెల్యే వంశీకృష్ణ

అచ్చంపేటటౌన్/చారకొండ/కల్వకుర్తిరూరల్/లింగాల/కోడేరు/ఊర్కొండ/తిమ్మాజిపేట/పెద్దకొత్తపల్లి/బిజినేపల్లి, ఆగస్టు 9 : చెట్టు లేకపోతే జీవమే లేదని, జీవకోటి మనుగడకు చెట్లే మూలమని కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. 'స్వచ్ఛదనం–పచ్చదనం' ముగింపు కార్యక్రమంలో భాగంగా శుక్రవారం అచ్చంపేటలో నిర్వహించిన కార్యక్రమానికి ఎమ్మెల్యే వంశీకృష్ణతోపాటు కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జీవ కోటి మనుగడకు చెట్లే ఆధారమన్నారు. లేకపోతే ఏ జీవి బతకడానికి అవకాశం లేదని పేర్కొన్నారు. జిల్లాలో 40లక్షల మొక్కలు నాటాలని లక్ష్యంగా పెట్టుకున్నామని, లక్ష్యానికి అనుగుణంగా మొక్కలు నాటారని, మిగిలిన మొక్కలు నాటే కార్యక్రమం కూడా కొనసాగుతుందని చెప్పారు. అలాగే అచ్చంపేట పట్టణంలోని 5వ వార్డులోని శ్రీసరస్వతీ శిశుమందిర్ పాఠశాలలో నిర్వహించిన 'స్వచ్ఛదనం–పచ్చదనం' కార్యక్రమానికి అచ్చంపేట మున్సిపల్ చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులు హాజరయ్యారు. పాఠశాల అవరణలో మొక్కలు నాటి మాట్లాడారు. ప్రతిఒక్కరూ తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. అనంతరం నిర్వహించిన పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. మొక్కలు పెంచడం అందరి బాధ్యతని చారకొండ ఎంపీడీవో ఇసాక్‌హుస్సేన్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో 'స్వచ్ఛదనం–పచ్చదనం'లో భాగంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద మండల వైద్యాధికారి మంజుభార్గవితో కలిసి ఎంపీడీవో మొక్కలు నాటారు. అదేవిధంగా మర్రిపల్లిలో గ్రామస్తులతో కలిసి మొక్క లు నాటారు. గ్రామాల్లో విరివిగా మొక్కలు నాటాలని కల్వకుర్తి ఆర్డీవో, మండల ప్రత్యేకాధికారి శ్రీను పిలుపునిచ్చారు. శుక్రవారం కల్వకుర్తి మండలం తర్నికల్ తండా గ్రామ పంచాయతీలో ఎంపీడీవో వెంకట్రాములు ఆధ్వర్యంలో 'స్వచ్ఛదనం– పచ్చదనం' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో హాజరై మొక్కలు నాటి నీటిని పోశారు. స్వచ్ఛదనం– పచ్చదనం కార్యక్రమంలో భాగంగా లింగాల మండలం సూరాపూర్ గ్రామ శివారులో రోడ్డుకు ఇరువైపులా మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఎంపీడీవో ఆంజనేయులు మా ట్లాడుతూ ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పెం చాలన్నారు. కోడేరు మండల కేంద్రంతోపాటు తీగలపల్లి, ఎత్తం గ్రామాల్లో 'స్వచ్ఛదనం–పచ్చదనం' ముగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మండల ప్రత్యేకాధికారి సుధాకర్‌సింగ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మొక్కలను నాటి సంరక్షించాలని సూ చించారు. అదేవిధంగా ఊర్కొండ మండలంలోని ఊర్కొండపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 'స్వచ్ఛదనం–పచ్చదనం కార్యక్రమంలో భాగంగా మండల ఇన్‌చార్జి ఎంపీడీవో లక్ష్మణ్ నాయక్, ఐకేపీసీసీ సునీల్‌కుమార్ రెడ్డి మొక్కలు నాటారు. అలాగే తిమ్మాజిపేట మండలంలోని ఆయా గ్రామాల్లో 'స్వచ్ఛదనం–పచ్చదనం' కార్యక్రమాన్ని నిర్వహించారు. శుక్రవారం మండలకేంద్రంలో దోమలు ప్రబలకుండా వీధులు, మురుగు ప్రాంతాల్లో బ్లీచింగ్ పౌడర్, ఆయిల్ చల్లారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని స్థానికులకు అవగాహన కల్పించారు. అనంతరం ఎంపీడీవో లక్ష్మీదేవి ఆధ్వర్యంలో మొక్కలను నాటారు. పెద్దకొత్తపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాల ఆవరణలో స్వచ్ఛదనం–పచ్చదనం కార్యక్రమంలో భాగంగా స్పెషల్ ఆఫీసర్ భూపాల్‌రెడ్డి విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు. బిజినేపల్లి మండలంలోని శాయిన్‌పల్లి, వసంతాపూర్ గ్రామాల్లో స్వచ్ఛదనం–పచ్చదనం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల ప్రత్యేకాధికారి రమాదేవి హాజరై మాట్లాడారు. గ్రామాల్లో పాఠశాలలు, ఆలయాలు, రోడ్డుకు ఇరువైపులా, ఖాళీ ప్రదేశాల్లో మొక్కలు నాటాలని గ్రామస్తులు పేర్కొన్నారు.

కార్యక్రమంలో ఆర్డీవో మాధవి, మున్సిపల్ చైర్మన్ శ్రీనివాసులు, మున్సిపల్ కమిషనర్ శ్యాంసుందర్, ఎంపీవో వెంకటేశ్, సీహెచ్‌వో శేఖర్‌రెడ్డి, హెచ్‌ఈవో ఎన్‌డీవీ చారి, పంచాయతీ కార్యదర్శులు గణేశ్, రవిశంకర్, వైద్య సిబ్బంది, జీపీ కార్మికులు, ఏపీవో రాజు, ఈసీ చందన, ఎంపీవో చంద్రశేఖర్, ఏపీవో హిమాంఅలీ, ఎంపీడీవో శ్రీనివాసులు, ఎంపీవో శ్రావణ్‌కుమార్, ఏపీవో సత్యనారాయణ, ఎంపీడీవో నాగేంద్ర, హెచ్‌ఎం శ్రీనివాస్‌రెడ్డి, కార్యదర్శి నాగశేషి, ఎంపీవో వెంకటయ్య, ఏపీవో మల్లికార్జున్, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

గొర్రెల మందను ఢీకొన్న లారీ

- 12 గొర్రెలు మృతి

పెద్దకొత్తపల్లి, ఆగస్టు 9: గొర్రెల మందను లారీ ఢీకొట్టగా 12 గొర్రెలు అక్కడికక్కడే మృతి చెందగా, మరో 30 గొర్రెలు తీవ్రంగా గాయపడిన ఘటన శుక్రవారం పెద్దకొత్తపల్లిలో చోటు చేసుకున్నది. మండల కేంద్రానికి చెందిన శారద, మల్లయ్య, గోపాల చిన్న బాలయ్యకు చెందిన గొర్రెలను మేతకు తీసుళ్లి తిరిగి ఇంటికి వస్తున్న క్రమంలో ఎంపీడీవో కార్యాలయ సమీపంలో కోదాడ నుంచి సిమెంట్ లారీ సాతాపూర్ సమీపంలోని గజా కంపెనీకి చెందిన లారీ సిమెంట్ లోడుతో వస్తూ గొర్రెల మందను ఢీకొట్టింది. దీంతో 12 గొర్రెలు అక్కడికక్కడే మృతి చెందగా, మరో 30 గొర్రెలు తీవ్రంగా గాయపడ్డాయి. దీంతో బాధితులు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై సతీశ్ తెలిపారు.

అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన వారిని శిక్షించాలి

కోడేరు, ఆగస్టు 9 : విజయవాడ నగరంలోని బందర్‌రోడ్డులో ప్రతిష్ఠించిన డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన వారిని వెంటనే శిక్షించాలని ఎస్సీ, ఎస్టీ కమిషన్ మాజీ సభ్యుడు నర్సింహ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన వారిని ఏపీ ప్రభుత్వం వెంటనే పట్టుకొని చట్టపరంగా శిక్షించాలని కోరారు.

తపాలా పథకాలతో పేదలకు లబ్ధి

పెద్దకొత్తపల్లి, ఆగస్టు 9: తపాలాశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పొదుపు పథకాలను పేదలు మధ్య తరగతి కుటుంబాలు సద్వినియోగం చేసుకోవాలని సీపీఐ జిల్లా కార్యదర్శి బాల్‌నర్సింహా అన్నారు. శుక్రవారం మండలంలోని చంద్రకల్‌లో తపాలాశాఖ ఆధ్వర్యం లో నిర్వహించిన పొదుపు పథకాల సదస్సులో ఆయన మాట్లాడారు. ప్రభుత్వాలు అమలు చేస్తున్న అనేక సంక్షేమ పథకాలను గ్రామీణస్థాయిలో తపాలా సిబ్బంది లబ్ధిదారులకు అం దించడం అభినందనీయమని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో సిబ్బంది మహ్మద్‌ఖాన్, జగన్, శ్రీనివాస్‌రెడ్డి, విష్ణుచారి, గ్రామీణ తపాలా సిబ్బంది తదిత రులు పాల్గొన్నారు.

ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి

- డీఎల్‌పీవో వెంకటయ్య

కేజీబీవీలో వంటశాలను పరిశీలిస్తున్న డీఎల్‌పీవో వెంకటయ్య

అమ్రాబాద్, ఆగస్టు 9 : విద్యార్థులపై ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని డీఎల్‌పీవో వెంకటయ్య అన్నారు. శుక్రవారం పదర మండలంలోని రాయలగండి కేజీబీవీ, పదర మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న శానిటైజేషన్ పనులను ఆయన పరిశీలించారు. పాఠశాల ఆవరణాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, శానిటైజేషన్ తప్పక చేయించాలని, మరుగుదొడ్లను పరిశుభ్రంగా ఎల్లప్పుడూ శుభ్రపరచాలని సంబంధిత సిబ్బందికి తెలిపారు. వసతి గృహాల్లో ఉండే విద్యార్థులకు దోమలు, ఈగలు రాకుండా ఫినాయిల్, లిక్విడ్‌లను ఉపయోగించి జ్వరాల బారిన పడకుండా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. విద్యార్థుల ఆరోగ్య విషయంలో స్పందించి వారిని దవాఖానకు తీసుకెళ్లి చికిత్స అందించాలని మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన, పోషకాలు ఉండే భోజనాన్ని అందించాలని ఆయన తెలిపారు. అదేవిధంగా పాఠశాలల్లో వంటశాలలను, మధ్యాహ్నం భోజనాన్ని, శానిటైజేషన్ పనులను పరిశీలించి తగు సూచనలను చేశారు. కేజీబీవీ ఆవరణలో ఉపాధ్యాయులతో కలిసి మొక్కలు నాటారు. అనంతరం జ్యోతినాయక్ తండాలో మొక్కలునాటే కార్యక్రమంలో పాల్గొని పాఠశాల విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సిబ్బంది, అధికారులు, అంగన్‌వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీకి డిగ్రీ విద్యార్థుల వినతి

ఎస్సీకి వినతిపత్రం అందజేస్తున్న విద్యార్థులు

నాగర్‌కర్నూల్, ఆగస్టు 9 : నాగర్‌కర్నూల్ ప్రభుత్వ డిగ్రీ సైన్స్ కళాశాల వి ద్యార్థులు శుక్రవారం పలు సమస్యలను ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ దృష్టికి తీసుకొచ్చా రు. కళాశాల పక్కనే ఉన్న పార్‌బాయిల్డ్ రైస్‌మిల్లు నుంచి ప్రమాదకర కాలుష్యరేణువులు విడుదల అవుతుండడంతో తాము తీవ్ర ఇబ్బందులు పడుతున్నామన్నారు. కళాశాలకు వచ్చిన వెంటనే తలనొప్పి, కళ్లమంటలు, శ్వాస సమస్యలతో తల్లడిల్లుతున్నామని, తక్షణమే సమస్య నుంచి మమ్మల్ని కాపాడాలని ఎస్పీకి వినతిపత్రం అందజేశారు. స్పందించిన ఎస్పీ కలెక్టర్‌తో మాట్లాడి సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

ఘనంగా ఆలయ కమిటీ ధార్మిక సమ్మేళనం

అచ్చంపేటటౌన్, ఆగస్టు 9 : నియోజకవర్గంలోని పలకపల్లి శివాలయంలో ఆలయ కమిటీ ధార్మిక సమ్మేళనాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించినట్లు వికాసతరంగిణి రాష్ట్ర కార్యదర్శి రఘునందన్ అన్నా రు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్రిదండి చిన్న జీయర్ స్వామి వారి కృషితో తిరుమల తిరుపతి దేవస్థానం సహకారంతో నల్లమల అచ్చంపేట ప్రాంతంలో 51 మందిరాలు మంజూరు అయ్యాయన్నారు. ఈ కార్యక్రమంలో సీబీఎం చైర్‌పర్సన్ ఎమ్మెల్యే సతీమణి చిక్కుడు అనురాధ హాజరై మాట్లాడారు. ఆలయాలకు తమ వంతుగా వాటి నిర్మాణంలో సహకరిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో అశోక్‌రావు, భవానీ ప్రసాద్, శివప్రసాద్, పల్స గోపాల్ యాదవ్, కొండల్ స్వామి, లావణ్య, విజయ్ కుమార్, శ్రీరామ్, కళ్యాణ చక్రవర్తి గోవింద్ పాల్గొన్నారు.

రైతులకు అందుబాటులో ఉండాలి

అచ్చంపేటరూరల్, ఆగస్టు 9 : మండలంలోని 38 గ్రామ పంచాయతీలు, 8 అనుబంధ గ్రామాలు తండాలోని రైతులకు ఎల్లప్పుడూ వ్యవసాయ విస్తర్ణాధికారులు అందుబాటులో ఉండాలని మండల వ్యవసాధికారి కృష్ణయ్య తెలిపారు. మండల వ్యవసాయ అధికారి కార్యాలయంలో ఆయన మండలంలోని 12 క్లస్టర్ల విస్థిర్ణాధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో రైతులకు సంబంధించిన పంటల నమోదు, రుణమాఫీలో భాగంగా అర్హత కలిగి ఉండాలన్నారు. ప్రస్తుతం రైతులు సాగు చేస్తున్న మొక్కజొన్న, జొన్న, పత్తి, కందులు, వరి పంటల్లో చీడీడల నివారణ గురించి రైతులకు అవగాహన కల్పించాలన్నారు.

రైతులకు రుణమాఫీ చేయాలి

కొల్లాపూర్, ఆగస్టు 9 : రైతులకు పట్టాపాస్ బుక్ ఆధారంగా రుణమాఫీ చేయాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు బాల్ నర్సింహ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం కొల్లాపూర్ పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో జరిగిన నిర్మాణ కౌన్సిల్ సమావేశానికి ముఖ్య అతిథి గా హాజరై మాట్లాడారు. రేషన్ కార్డు ఆధారంగా రుణమాఫీ చేయడం సరి కాదన్నారు. సమావేశంలో మండల కార్యదర్శి శివుడు, సభ్యులు కురుమయ్య, యూసుఫ్, శంకర్, తిరుపతి, వెంకటమ్మ ఉన్నారు.

గుట్కాదందాపై పోలీసుల దాడులు

- ఒకరిపై కేసు నమోదు

గుట్కా దందాలపై దాడులు నిర్వహిస్తున్న పోలీసులు

పెంట్లవెల్లి, ఆగస్టు 9 : మండలంలోని జటప్రోల్‌లో గుట్కా దందా చేస్తున్న షాపులపై శుక్రవారం రాత్రి పోలీసులు దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్మల కిరాణంలో రూ.7వేల విలువ గల గుట్కా ప్యాకెట్లు స్వాధీనం చేసుకొని దుకాణ దారుడు శ్రీనుపై కేసు నమో దు చేసినట్లు ఎస్సై రామన్‌గౌడ్ పేర్కొన్నారు. ఇదిలా ఉండగా గ్రామంలో ప్రధాన రహదారి పక్కన ఉన్న మరో రెండు షాపుల్లో గుట్కాలు దొరికినా గ్రామానికి చెందిన బడా రాజకీయ నాయకుల ఒత్తిడితో పట్టుబడిన మరో ఇద్దరిని పోలీసులు వదిలిపెట్టారని ఆరోపణలు గుప్పు మంటున్నాయి. ఈ విషయంపై ఎస్సై రామన్‌గౌడ్‌ను వివరణ కోరగా మరో రెండు షాపులో గుట్కాలు లభించిన మాట వాస్తవమేనని పోలీస్ రికార్డులో చూపడానికి గుట్కా ప్యాకెట్లు తక్కువగా ఉండడంతో వారిపై కేసులు నమోదు చేయలేదని ఎస్సై తెలిపారు. ఈ దాడుల్లో పోలీస్ సిబ్బంది ఉన్నారు.

ఎస్సీ డీపీతో ఫేక్ ఇన్‌స్టాగ్రామ్

- అప్రమత్తంగా ఉండాలని సూచన

ఎస్సీ డీపీతో క్రియేట్ చేసిన నకిలీ ఇన్‌స్టాగ్రామ్ అకౌంట్

నాగర్‌కర్నూల్, ఆగస్టు 9 : నాగర్‌కర్నూ